విశాలాంధ్ర కృష్ణా జిల్లా

ఉద్యోగ భద్రత కల్పించండి

విశాలాంధ్ర-కూచిపూడి: గ్రామాల్లోకి వెళ్లి 104 సంచార వైద్యశాల ద్వారా సేవలందిస్తున్న తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని శుక్రవారం నిడుమోలులో పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్‌కు 104 ఉద్యోగులు వినతి పత్రం అందజేశారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సమయంలో 104 సిబ్బంది వెళ్లి కలిశారు. ప్రైవేటు ఏజెన్సీ ద్వారాకాకుండా గతంలో మాదిరిగా 104ను ప్రభుత్వమే నిర్వహించి తమను ఆదుకోవాలని కోరారు. 104 యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కైలా కోమలి, సిబ్బంది మల్లికార్జునరావు, వీరబాబు, బత్తుల రవీంద్ర కుమార్, అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ప్లాస్టిక్ వాడొద్దు

విశాలాంధ్ర-కూచిపూడి: ప్లాస్టిక్ సంచులు వినియోగంతో పర్యావరణ కాలుష్యం ఏర్పడి అనారోగ్యాల పాలు అవుతున్నామని వీటి వినియోగాన్ని అరికట్టాలని పెదపూడి సచివాలయ వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ సోమయాజులశ్రీ రామాంజనేయులు హెచ్చరించారు. సచివాలయ విఆర్వో జె.కోటేశ్వరరావు, గ్రేడ్ 5 కార్యదర్శి లోయ నాగ కళావతి ,పంచాయతీ వాలంటరీ సాలి సునీల్ తదితరులతో కలిసి పెదపూడి గ్రామంలో దుకాణాల వద్దకు వెళ్లి ప్లాస్టిక్ క్యారీ బ్యాగులతో సరుకులు ఇవ్వవద్దని సూచించారు. ఏ విధమైన అనారోగ్యానికిగురికాని పేపర్ సంచులను, గుడ్డసంచులను వినియోగించే విధంగా వినియోగదారులకు సైతం అవగాహన కల్పించాలని సూచించారు. ప్లాస్టిక్ నిర్మూలనను ప్రతి ఒక్కరూ మహా యజ్ఞంలా అమలుపరచాలని కోరారు.

పలు కుటుంబాలకు మండలి పరామర్శ

విశాలాంధ్ర-కోడూరు: కృష్ణాజిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు మండలి వెంకట్రావు శుక్రవారం మండలంలోని మాచవరం గ్రామంలో కొంతకాలం క్రితం మృతి చెందిన టీడీపీ నాయకురాలు జరుగు వెంకాయమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి వారి మృతికి ప్రగాఢ సానుభూతి తెలియచేశారు, మరోక టీడీపీ నాయకులు విశ్వంశెట్టి సుబ్బారావు అనారోగ్యం పాలై, ఇంటి వద్దే ఉంటూ వైద్యం పొందుతున్న వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. టీడీపీ నాయకులు కురాకుల శివయ్య, కురాకుల ప్రసాద్, అప్పికట్ల సుబ్రహ్మణ్యం, అప్పికట్ల కృష్ణబాబు ఉన్నారు.

అవగాహనతో ప్రమాదాలకు అడ్డుకట్ట

విశాలాంధ్ర-గుడివాడ: ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించి, ప్రజల్లో మార్పు తీసుకువచ్చేలా పోలీస్ శాఖ కృషి చేస్తోందని గుడివాడ డీఎస్పీ పి.శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం స్థానిక బస్టాండ్ సెంటర్లో పోలీస్ కంట్రోల్ రూమ్‌ను పునరుద్ధరించి, ప్రారంభించారు. నిత్యం రద్దీగా ఉండే బస్టాండ్ సెంటర్లో ట్రాఫిక్ ద్వారా తరచు ప్రమాదాలు జరుగుతున్నట్లు గుర్తించామన్నారు. సంబంధిత సర్కిల్ పోలీస్ అధికారులు, ట్రాఫిక్ పోలీసులతో సంప్రదించి ప్రజల్లో అవగాహన కల్పించి, మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో కంట్రోల్ రూమ్‌ను పునరుద్ధరించినట్లు తెలిపారు. టూ టౌన్ సీఐ తులసీధర్, ట్రాఫిక్ ఎస్ఐ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర-గుడివాడ: స్వామి వివేకానంద సేవా సమితి ద్వారా దశాబ్ద కాలంగా నిస్వార్థ సేవలు అందిస్తున్న ఉరిటి రామారావు ఆదర్శప్రాయుడని పట్టణ వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు గొర్ల శ్రీను అన్నారు. ఉరిటి రామ్‌కుమార్, లక్ష్మి మోహన్‌రావుల జ్ఞాపకార్థం స్థానిక బస్టాండ్ వద్ద స్వామి వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మజ్జిగ పంపిణీ శిబిరాన్ని వైసీపీ అధ్యక్షుడు గొర్ల శ్రీను ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ చిన్న వయసులోనే పెద్ద మనసుతో వ్యక్తిగతంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు చింతల భాస్కరరావు, సింగిరెడ్డి గగారిన్, కొలుసు శివ పాల్గొన్నారు.

ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-కూచిపూడి: ప్రజలకు మంచి చేస్తూ పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అండగా నిలవాలని పామర్రు నియోజకవర్గ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ పిలుపునిచ్చారు. మొవ్వ మండలం నిడుమోలు గ్రామంలో శుక్రవారం ఉదయం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజలకు సంక్షేమ పథకాలను వివరించారు. సర్పంచ్ కొమరగిరి అంజలి, మండల స్థాయి ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

31లోగా కౌలు కార్డులకు దరఖాస్తు

విశాలాంధ్ర-పమిడిముక్కల: మండలంలోని కౌలు రైతుల కార్డులకు కొరకు ఈ నెల 31లోపు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి ఎస్.గణేష్ రెడ్డి తెలిపారు. కౌలు చేస్తున్న వారు సంబంధిత భూ యజమాని నుంచి ధ్రువపత్రం తీసుకుని గ్రామ రెవెన్యూ అధికారికి దరఖాస్తు జతచేసి ఇస్తే దానిని పరిశీలించి కార్డు మంజూరు చేస్తారన్నారు. దీనివల్ల బహుళ ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు.

వలంటీర్ నాగరాణి 'సేవా వజ్ర'

విశాలాంధ్ర-కూచిపూడి: మొవ్వ మండలంలో ఉన్న వలంటీర్లకు అవార్డులు ప్రకటించారు. 272 మందిలో ఒకరికి సేవా వజ్ర, ఐదుగురికి సేవా రత్నలు, మిగిలిన వారికి సేవా మిత్ర అవార్డులు ప్రకటించినట్లు ఎంపీడీవో వి సుధా ప్రవీణ్ శుక్రవారం పేర్కొన్నారు. సేవా వజ్రకి రూ. 30వేలు, సేవా రత్నకి రూ.20 వేలు, సేవా మిత్రకి రూ.10వేలు చొప్పున ప్రభుత్వం అందజేస్తుందని వెల్లడించారు. సేవా వజ్రగా పెదపూడికి చెందిన వలంటీర్ బోలెం నాగరాణి ఎంపికైందన్నారు. అలాగే సేవా రత్నలుగా మురారి శిరీష (అయ్యంకి), జూనపూడి సంధ్యారాణి (భట్ల పెనుమర్రు), మట్టా భాస్కర్ (వేములమడ), నెరుసు శ్రావణి (నిడుమోలు), జీనత్ ఉన్నీసా షేక్ (మొవ్వ-1) ఎంపికైనారని తెలిపారు.

మంత్రి జోగి రమేష్ సమీక్షా సమావేశం

విశాలాంధ్ర-పెడన: ఈనెల 22వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మచిలీపట్నం పోర్టు పనులు ప్రారంభోత్సవానికి మచిలీపట్నం విచ్చేయుచున్న సందర్భంగా పెడన మార్కెట్ యాడ్ సమావేశ మందిరంలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ కార్యాచరణ ప్రణాళిక చర్చించడం కోసం శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పెడన నియోజవర్గ పరిధిలో ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఓడరేవుతో మారనున్న జిల్లా రూపురేఖలు

విశాలాంధ్ర-మచిలీపట్నం: మచిలీపట్నం ఓడరేవు నిర్మాణంతో కృష్ణాజిల్లా రూపురేఖలు మారిపోనున్నాయని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ పేర్కొన్నారు. శుక్రవారం మంత్రి, జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, ఎస్పీ పీ జాషువా, మాజీ మంత్రి, మచిలీపట్నం ఎమ్మెల్యే పేర్ని వెంకటరామయ్య(నాని), పామర్రు ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌లతో కలసి ఈనెల 22న సీఎం పర్యటించే ప్రాంతాలను సందర్శించారు. తొలుత కలెక్టరేట్లో సమావేశం అనంతరం మచిలీపట్నం ఓడరేవు నిర్మాణ ప్రాంతమైన తపసిపూడికి చేరుకొని అక్కడ నిర్మించిన హెలిపాడ్, సముద్రుని పూజ కోసం ఏర్పాటుచేసిన ర్యాంపు, పైలాన్ తదితర ఏర్పాట్లను పరిశీలించి పక్కాగా నిర్మించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం మచిలీపట్నం చేరుకుని పోలీస్ కవాతు మైదానంలో ఏర్పాటు చేస్తున్న రెండో హెలిపాడ్‌ను పరిశీలించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా హెలిప్యాడ్ పక్కాగా ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యమంత్రికి వీడ్కోలు పలికే సమయంలో ప్రజాప్రతినిధులు ఒక వరుసలో నిలిచి పరిచయం చేసుకునేందుకు వీలుగా పక్కాగా బారికేడ్ ఏర్పాటు చేయాలన్నారు. తదనంతరం వారు నగరంలోని ఈత కొలను వద్ద గల స్కౌట్స్ గైడ్స్ మైదానంలో బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. మచిలీపట్నం ప్రజల చిరకాల వాంఛ నెరవేరనున్నదని రమేష్ అన్నారు. పోర్టు నిర్మాణ పనులు మొదలు ఎప్పుడెప్పుడా అని కోస్తా ప్రజలు ఎదురుచూస్తున్నారని, ఆ ఘడియ మరో రెండు రోజుల్లో రానుందన్నారు. ఈనెల 22న మచిలీపట్నం ఓడరేవు నిర్మాణ పనులు ప్రారంభించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జిల్లాకు రానున్నారని తెలిపారు. కొన్ని వందల సంవత్సరాల ఘన చరిత్ర కలిగిన మచిలీపట్నం పోర్టు పునర్నిర్మాణంతో మచిలీపట్నానికి పూర్వ వైభవం తీసుకురావాలని స్థానిక ఎమ్మెల్యే పేర్ని వెంకటరామయ్య(నాని) సంకల్పించారన్నారు. దశా దిశా నిర్దేశం కలిగిన మనసున్న ఆనాటి ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి నేతృత్వంలో ప్రారంభమైన పోర్టు నిర్మాణ పనుల ప్రక్రియ ఈ రోజు కార్యరూపం దాలుస్తోందన్నారు. ఒకపక్క పోర్టు నిర్మాణం, మరోపక్క వైద్య కళాశాల ఈ సంవత్సరమే అన్ని అనుమతులు పొంది విద్యార్థులు చేరే పరిస్థితి ఉందన్నారు. అలాగే ఫిషింగ్ హార్బర్ పనులు శరవేగంగా నడుస్తున్నాయన్నారు. రాష్ట్రంలో కళ్లకు కట్టినట్లుగా వేగవంతంగా జరుగుతున్న అభివృద్ధి పనులను రాష్ట్ర ప్రజలు చూడాలన్నారు. అలాగే అభివృద్ధి జరగలేదంటున్న ప్రతిపక్షాలు ఒకసారి ఇక్కడికి వచ్చి చూడాలన్నారు. ఈ పర్యటనలో మంత్రి వెంట అదనపు ఎస్పీలు రామాంజనేయులు, ఎస్పీడీ ప్రసాద్, పోర్ట్ అధికారులు విద్యాశంకర్, తులసీదాస్, జడ్పీ సీఈవో జ్యోతిబసు, డీపీఓ నాగేశ్వర్ నాయక్, తాసిల్దార్ సునీల్ బాబు తదితర అధికారులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర-కూచిపూడి: మొవ్వ మండలం నరసంపాలెంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న 397 మంది కూలీలకు శుక్రవారం కమ్యూనిస్టు నేత పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి సందర్భంగా జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు. తొలుత సుందరయ్య చిత్రపటానికి పూలు వేసి లాల్ సలాం చేస్తూ నివాళులర్పించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కేంద్ర ప్రభుత్వం జాతీయఉపాధి హామీ పనుల పథకం రద్దు పరచి కూలీలకు పని లేకుండా చేసే ఆలోచనను విరమించుకోవాలని సూచించారు. ప్రస్తుతం కూలీలకు వంద రోజులు పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఫీల్డ్ అసిస్టెంట్లకు ఇప్పుడు ఇచ్చే వేతనాన్ని26 వేల రూపాయలకు వేతనాన్ని పెంచాలని కోరారు. ఎన్ఆర్ఈజీఎస్ పథకాన్నిరద్దుపరిచి కూలీలజీవనభృతిపై వేటు వేయరాదని పేర్కొంటూ, కేంద్ర ప్రభుత్వం ఆ దేశభక్తి సాధిస్తే దీనిపై పోరాడుతామనిహెచ్చరించారు. నాయకులు శీలం ప్రకాశరావు, శీలం నారాయణరావు, కాకి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ పాలనతో భ్రష్టుపట్టిన రాష్ట్రం: కాగిత

విశాలాంధ్ర-పెడన: వైసీపీ పాలనలో రాష్ట్రం భ్రష్టుపట్టిందని మచిలీపట్నం పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు కొనకళ్ల నారాయణరావు అన్నారు. శుక్రవారం పెడన నియోజవర్గ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ కాగిత కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఇదేమి కర్మ మన రాష్ట్రానికి ముగింపులో కొనకళ్ల నారాయణరావు పాల్గొన్నారు. రాష్ట్రంలో వైసీపీ పాలనలో ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. అందుకే ఇదేమి కర్మలో ప్రజలు సమస్యలను తెలియజేశారన్నారు. దాదాపు లక్ష మందికి పైగా ప్రజల్ని ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో కలిశామన్నారు. కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గంలో 23 వేలకు పైగా కుటుంబాలను ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో కలిశామన్నారు. పార్టీ నిర్దేశించిన 14 సమస్యలతో పాటు ప్రజలు అనేక సమస్యలను ప్రజలు ఏ కరువు పెట్టారన్నారు. పారిశుధ్య నిర్వహణ, తాగు నీటి సమస్య, అభివృద్ధి శూన్యం, రహదారుల అద్వాన్నం చేనేత రంగం కుదేలు తదితర ప్రధాన సమస్యలను ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చారని అన్నారు. ఆక్వా రంగం పూర్తిగా దెబ్బతిందన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొనకళ్ళ. బుల్లయ్య, బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ రాష్ట్ర మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు, నియోజకవర్గ పరిశీలకుడు సాధనాల ఏడుకొండలు, పెడన జడ్పీటీసీ అర్జా వెంకట్ నగేష్, గూడూరు, పెడన, బంటుమిల్లి మండల అధ్యక్షులు పోతన స్వామి, శలపాటి ప్రసాద్, కూనప రెడ్డి వీరబాబు, బొర్రా కాశి, సీరం. ప్రసాద్, ఉమ్మడిశెట్టి శ్రీరామ్మూర్తి, కట్టా. మునేశ్వరరావు, పంద్రాజు హరిబాబు, చెన్నూరు శేఖర్, వేముల ప్రసాద్ కన్నెపాటి సాయికిరణ్, బొడ్డు చిన్న బాబు తదితరులు పాల్గొన్నారు

కోసూరు దోపిడీ దొంగల అరెస్టు

విశాలాంధ్ర-కూచిపూడి: మొవ్వ మండలం కోసూరు గ్రామంలో ఒంటరిగా వృద్ధురాలైనమహిళ ఇంట్లోకి గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు ప్రవేశించి బంగారం చోరీ చేసిన సంఘటనలో కూచిపూడి పోలీసులు నేరస్తులను శుక్రవారం అదుపులోకి తీసుకొని వారి వద్ద గల బంగారం ,మోటార్ సైకిల్, సెల్ ఫోన్లను చేసుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలు ఇవి.... కోసూరు గ్రామంలో ఒంటరిగా నివసిస్తున్న వృద్ధురాలు గోగినేని బేబీసరోజిని ఇంట్లోకి గత నెల 20న అదే గ్రామానికి చెందిన ముద్దాయి కొనగల్లు అంకాలరావు, బాల నేరస్తుడు (జువే సైల్)తో కలసి ఈమె ఇంట్లోకి ప్రవేశించి నోరు మూసి చేతులు కట్టేసి అరిస్తే చంపుతామని బెదిరించి మెడలో ఉన్న బంగారపు గొలుసు, చేతులు గున్న మూడు బంగారు గాజులు లాక్కొని పారిపోయారు. కృష్ణా జిల్లా ఎస్పీ పి జాషువా ఆదేశాల మేరకు గుడివాడ డి.ఎస్.పి పి శ్రీకాంత్ పర్యవేక్షణలో పామరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్.వెంకటనారాయణ ఆధ్వర్యంలో కూచిపూడి ఎస్సై డి సందీప్ తో పాటు సిబ్బంది రెండు బృందాలుగా ఏర్పడి దర్యాప్తు నిర్వహించారు. నేలస్తుల నుంచి రూ.4,01,500 విలువగలబంగారు గొలుసు, మూడు బంగారు గాజులు (సుమారు తొమ్మిది కాసులు), ఒక మోటార్ సైకిల్, రెండు సెల్ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నేరస్థులు ఇద్దరిని కొడాలి వెళ్లే రోడ్డులో అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసినట్లు గుడివాడ డిఎస్పి పి శ్రీకాంత్ తెలిపారు ఈ కేసులో ప్రతిబి ఘనపరిచిన సిఐ వెంకటనారాయణ, ఎస్సై డి సందీప్, కానిస్టేబుల్స్ ఎస్ నరసింహారావు, పి శేష్ కుమార్, బి ప్రమోద్, బి గోపిరాజు, కే నాగరాజు, కే ఎస్ శివాజీ, హెూంగార్డు కె.వి సతీష్ కుమార్ లను అభినందించి రివార్డులను అందజేశారు.

బందరు పోర్టుకు ఎన్నిసార్లు శంకుస్థాపన చేస్తారు? టీడీపీ

విశాలాంధ్ర-మచిలీపట్నం: ఎమ్మెల్యే పేర్ని నాని పోర్ట్‌కు ఎన్నిసార్లు శంకుస్థాపనలు చేస్తారని టీడీపీ మచిలీపట్నం నియోజకవర్గ మహిళా విభాగం సూటిగా ప్రశ్నించింది. మచిలీపట్నం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మహిళా విభాగం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గతంలో రాజశేఖర్ రెడ్డి హయాంలో ఇదే పోర్టుకి శంకుస్థాపన చేశారు. ఒంటెల మీద ఊరేగారు. ప్రజాధనాన్ని వృథా చేశారు. తర్వాత కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వంలో ఇదే పోర్టుకు మళ్లీ శంకుస్థాపన అంటూ గుర్రాల మీద ఊరేగి బందరంతా హడావిడి చేసి అదిగో పోర్టు ఇదిగో షిప్పు అని అరిచేతులో వైకుంఠం చూపించారు. మళ్లీ ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో మళ్లీ పోర్టు శంకుస్థాపన అంటూ మళ్లీ ఊరేగుతున్నారు. ఇందుకు మీకు సిగ్గుగా లేదా? బందరు ప్రజలు నవ్విపోదురు గాక మాకేంటి అన్నట్టు.. ఇంత ప్రజాధనాన్ని వృథా చేసి శిలాఫలకం వేసి మీరు సాధించేదేంటి, కేవలం కమిషన్ల కోసం కక్కుర్తి పడి పోర్టుకు మళ్లీమళ్లీ శంకుస్థాపనలు అంటూ కాలయాపన చేస్తూ బందరు ప్రజలను పచ్చి మోసం చేస్తున్నారన్నారు. ఈ ఉసురు మీకు ఊరికే పోదనీ, మీకు చేతనైతే, మీరు చేయగలిగితే ఇప్పటికే గత ప్రభుత్వంలో నిర్మించిన టిడ్కో ఇళ్లు 6,400 లబ్దిదారులకు సాంక్షన్ చేయకుండా వాళ్లని వేధిస్తున్నారన్నారు. మీకు నిజంగా చిత్తశుద్ధి ఉండి బందరు ప్రజలకు మేలు చేయాలనుకుంటే తక్షణమే ఆ ఇళ్లను లబ్దిదారులకు పంపిణీ చేసి చిత్తశుద్ధి నిరూపించుకోమని హితవు పలుకుతున్నామన్నారు. గతంలో నిర్మించిన రిజర్వాయర్లను వినియోగంలోకి తెచ్చి ప్రజలకు మేలు చేయాలనీ, గత ప్రభుత్వంలో శంకుస్థాపనలు చేసి పనులు ప్రారంభించిన స్టేడియం, అంబేద్కర్ భవన్, కాపు భవన్, బీసీ భవన్‌లను మున్సిపల్ ఆఫీస్ భవనం, ఎమ్మార్వో ఆఫీస్ భవనం, ఆర్డిఓ ఆఫీస్ భవనం తక్షణమే పనులు ప్రారంభించి వినియోగంలోకి తెచ్చి చిత్తశుద్ధిని చాటుకోమని చెబుతున్నామన్నారు. ఇవేమీ చేతగాని, చావలేని చేయలేని బందరు ఎమ్మెల్యే పేర్ని నాని తగుదునమ్మా అని జబర్దస్త్‌లో కమెడియన్ లాగా మైకుల ముందు వయ్యారాలు పోతూ అదిగో పోర్టు ఇదిగో పోర్టు, టెంట్ వేసుకోండి, కుర్చీలు వేసుకోండి, 26 నెలల్లో పోర్టు ఇదిగో షిప్పు అదుగో కంపెనీలు బందరు మారిపోతుంది ఉద్యోగాలు వచ్చేస్తున్నాయి ప్రజల సమస్యలు తీరిపోతున్నాయి అంటు డప్పు కొడుతున్నారన్నారు. వలంటీర్లను వేపుకు తింటున్నారని, వాళ్లను మనుషుల్లాగా చూస్తున్నారా, ఐదువేల రూపాయల ముఖాన కొట్టి ఉదయం నుంచి రాత్రి వరకు వాళ్లతో వెట్టి చాకిరీ చేయించుకుంటున్నారని ఆరోపించారు. లంకి శెట్టి నీరజ, పాలపర్తి పద్మజ, వసంతకుమారి, భూపతి త్రిపుర, జొన్నలగడ్డ విజయలక్ష్మి, శ్రీదేవి, మద్దాల లక్ష్మీ నాంచారమ్మ, రాజ్యలక్ష్మి, ముంతాజ్, మోదుగుమూడి పద్మావతి పాల్గొన్నారు.

జోగి చేతకాని మంత్రి: సుధీర్

విశాలాంధ్ర-పెడన: రోమ్ నగరం తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేలు వాయిస్తూ కూర్చున్నాడంట మన ఘనత వహించిన దద్దమ్మ మంత్రి జోగి రమేష్ తీరు కూడా అలానే ఉందని జనసేన నాయకుడు యడ్లపల్లి రామ్ సుధీర్ విమర్శించారు. ఓవైపు పెడన నియోజవర్గ ప్రజలు వేసవిలో తాగునీరు దొరక్క దాహమో రామచంద్ర అంటూ అల్లాడుతుంటే ఈ దద్దమ్మ మంత్రి వాళ్ల నాయకుడు జగన్ చుట్టూ తిరిగే పనిలో బిజీగా ఉన్నాడని, వాళ్ల నాయకుడు కళ్లల్లో ఆనందం కోసం పవన్ కళ్యాణ్ మీద తీవ్ర వ్యాఖ్యలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నాడని ఆరోపించారు. పెడన నియోజకవర్గ ప్రజలు రెండుసార్లు ఓట్లు వేసి గెలిపిస్తే నియోజక వర్గాన్ని పేకాట క్లబ్బులు, అక్రమ మైనింగ్‌లు, సెటిల్మెంట్లతో జేబులు నింపుకోవడం మినహా చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పగలరా అని, పెడన పట్టణంలో ప్రజలు తాగునీరు లేక అల్లాడు తున్నారని, వారి ఆర్తనాదాలు వినిపించడం లేదా అని నిలదీశారు. పెడన నియోజవర్గంలో అడుగడుగునా సమస్యలతో అల్లాడుతుంటే అది పట్టించుకునే తీరిక లేదు గాని మైకు దొరకగానే పవన్ కళ్యాణ్ మీద పడదానికి మాత్రం సమయం దొరుకుతుందా అని జనసేన అధ్యక్షుల వారి మీద చేసిన వ్యాఖ్యలకు నువ్వు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని సుధీర్ తెలిపారు.

ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి

విశాలాంధ్ర-విజయవాడరూరల్: కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి కార్యక్రమాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. నగరంలోని ప్రతి డివిజన్లో సుందరయ్య చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించడంతో పాటు, పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.పేద విద్యార్థులకు పుస్తకాల పంపిణీ, మజ్జిగ, శీతల పానీయాలు పంపిణీ, అల్పాహారం పంపిణీ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సీహెచ్ బాబురావు, రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, నగర కార్యదర్శులు బి.రమణ రావు బి.సత్తిబాబు, జిల్లా కమిటీ సభ్యులు పి.కృష్ణ కే. దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

సుందరయ్య బాటలో నడవాలి

భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి సందర్భంగా విజయవాడ సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ సీఐటీయూ సెంట్రల్ సిటీ ఆధ్వర్యంలో శుక్రవారం పైపులు రోడ్డు సెంటర్ వద్ద సుందరయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ముఖ్యఅతిథిగా అనంత సేవా సంఘం అధ్యక్షులు పెనుమత్స అప్పలరాజు, ఆటో వర్కర్స్ యూనియన్ సీనియర్ నాయకులు ముచ్చర్ల దుర్గారావు పాల్గొన్నారు. ఇంకా సెంట్రల్ సిటీ అధ్యక్షులు కె. దుర్గారావు, ఆటో వర్కర్స్ యూనియన్ సి.ఐ.టి.యు సెంట్రల్ సిటీ ప్రధాన కార్యదర్శి ఎం. హనుమంతరావు, కోశాధికారి ఎ. నాగబ్రహ్మం, స్థానిక సి.ఐ.టి.యు నాయకులు సి.హెచ్ శ్రీనివాస్, ఆటో వర్కర్ యూనియన్ నగర నాయకులు డి. రాజారత్నం చిన్ని) బి. కుమార్, ఎస్.కె నాగూర్, ఎం. విజయ భాస్కర్, డి. సుబ్రహ్మణ్యం, ఎం. శ్రీనివాస్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఉపాధి నిధుల సిమెంట్ వృథా

విశాలాంధ్ర-విస్సన్నపేటటౌన్: ఉపాధిహామీ నిధులతో గ్రామాభివృద్ధి కోసం సేకరించిన సిమెంటు బస్తాలు నిరుపయోగంగా పాడైన వైనం విస్సన్నపేట మండలంలో వెలుగు చూసింది. వందల సంఖ్యలో ఉన్న ఈ బస్తాలు ఎప్పుడు వచ్చాయి, ఎన్ని ఖర్చయ్యాయి, ఇంకా ఎన్ని పాడయ్యాయనే విషయంలో అధికారులు, ప్రజాప్రతినిధుల మధ్య స్పష్టత లేకపోవటం విశేషం. వివరాల్లోకి వెళితే...వేమిరెడ్డిపల్లి పంచాయతీ గ్రామ ఎస్సీవాడ ప్రాంతంలో రహదారిని సీసీ రహదారిగా అభివృద్ధి చేయటం, ఇదే గ్రామంలో రైతుభరోసా కేంద్రం, గ్రామ సచివాలయాల నిర్మాణానికి నరేగా నిధులతో పంచాయతీరాజ్ విభాగం నిధులు కేటాయించింది. ఈ నిధుల్లో ప్రభుత్వం సూచించిన సంస్థ నుంచి అధికారులే సుమారు వెయ్యి బస్తాల సిమెంటు కొనుగోలు చేసి, గ్రామానికి తరలించారు. వచ్చిన సిమెంటులో కొంతభాగం వినియోగించి సచివాలయం, రైతుభరోసా కేంద్రాల నిర్మాణం పూర్తి చేశారు. సీసీ రహదారి అభివృద్ధికి మిగిలిన సిమెంటు ఖర్చు చేయాల్సి ఉండగా, ఈపనులు ఆరంభం కాలేదు, దీని గురించి అధికారులు అంతగా శ్రద్ధ చూపిన దాఖలాలు లేకపోవటంతో రోజులు నెలలుగా, ఏళ్లుగా గడిచి పోయాయి. దీంతో మూడు మాసాలలోపు వినియోగించాల్సిన సుమారు 800 బస్తాల సిమెంటు నిరుపయోగమై, ఎందుకూ పనికిరాని విధంగా పాడయ్యింది. ఈ విషయమై పంచాయతీరాజ్ ఏఈ దేవసహాయంను విచారించగా, సిమెంటు బస్తాలు పాడైన విషయం వాస్తవమేనన్నారు. భవనాల నిర్మాణం, సీసీ రహదారి అభివృద్ధి కోసం సిమెంటును నిర్మాణదారులకు అప్పగించామన్నారు. భవనాల నిర్మాణం పూర్తయినా, సీసీ రహదారి అభివృద్ధి పనులు ఆరంభం కాకపోవటంతో సిమెంటు పాడయ్యిందన్నారు. ఈ నష్టాన్ని ఆయా పనుల నిర్మాణదారుల నుంచి తిరిగి రాబడతామని పేర్కొన్నారు. ఈ విషయమై గ్రామ సర్పంచి పంతంగి విజయకుమారిని విచారించగా, పెద్దమొత్తం సిమెంటు తమ గ్రామంలో నిరుపయోగమైన విషయం వాస్తవమేనన్నారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన భవనాలకు కొంత సిమెంటును తమకు కేటాయించగా, మూడేళ్ల క్రితమే పనులు పూర్తి చేసి, భవనాలు అప్పగించామన్నారు. సీసీ రహదారి అభివృద్ధి పనులను అధికారులు ఎవరికి అప్పగించారన్న సమాచారం కూడా తమకు తెలియదని పేర్కొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

విశాలాంధ్ర-పెదపారుపూడి: మండలం వీబీఎస్ ద్వారా విద్యార్థులు జ్ఞానం పెంపొందించుకోబడుతుందని పెదపారుపూడి సర్పంచ్ సప్పిడి సమీరా అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన పెదపారుపూడి రక్షణ సైన్య దేవాలయంలో విద్యార్థిని, విద్యార్థులకు వి బి ఎస్ క్లాసులు నిర్వహించబడ్డాయి. విద్యార్థులకు ఆటలు పోటీల్లో విద్యా విజేతలైన వారికి బహుమతులను అందజేశారు. అనంతరం సర్పంచి సమీరా మాట్లాడుతూ వేసవికాలంలో విద్యార్థులు దేవుని జ్ఞానం పెంపొందించుకోబడుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ కాపరి మేజర్ వాసి బెనర్జీ మేజర్, వాసే జయప్రద, వాసే నవ్య, సంఘ పెద్దలు దగాని జోసఫ్, భూషణ్ కుమార్, గృహ సమితి సభ్యులు పీక పద్మ, గుమ్మడి ఏసు మరియమ్మ, దగాని గ్రేస్, బండి ఉదయ్ కుమారి, సండే స్కూల్ టీచర్స్ గుమ్మడి ప్రీతి, నత్త సోనియా వర్ష వర్ధన, తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురు విద్యార్థులు ఆణిముత్యాలు

విశాలాంధ్ర-తిరువూరు: తిరువూరు నియోజకవర్గంలో ఈ ఏడాది 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులు జగనన్న ఆణిముత్యాలు పురస్కారాలకు ఎంపికయ్యారు. గంపలగూడెం మండలం కనుమూరు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని జెర్రిపోతుల లక్ష్మి (573మార్కులు), ఏ కొండూరు మండలం కోదూరు జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన శీలం ధనలక్ష్మి (567), తిరువూరు జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన పిట్ట స్ఫూర్తి (564) ఈ పురస్కారాలకు ఎంపికైనట్లు అధికారులు తెలిపారు.

సాయికుమార్ అరెస్టును ఖండించిన సీపీఐ

విశాలాంధ్ర-విజయవాడ (చిట్టినగర్): ఎన్‌సీఆర్టీ పాఠ్య పుస్తకాల్లో చరిత్ర పాఠ్యాంశాలను తొలగించ వద్దని ముఖ్యమంత్రి ద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని కోరేందుకు సీఎంకు వినతి పత్రం ఇచ్చేందుకు అనుమతి కోరినా ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి ఎం.సాయికుమార్‌ను పోలీసులు అరెస్టు చేయటాన్ని సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో ఖండించారు. పూర్వం రాజు వస్తే ప్రజలు రాజు కంట పడకుండా దూరంగా వెళ్లేవారని ఇప్పుడు సీఎం జగన్ కూడా అలాంటి నియంత పోకడలు అనుసరిస్తున్నారని ఆరోపించారు. ఎన్‌సీఆర్టీ పాఠ్య పుస్తకాల్లో డార్విన్ సిద్ధాంతం, మొఘల్ చరిత్ర, భగత్ సింగ్, గాంధీ వంటి సమరయోధుల చరిత్రను పాఠ్యశాల నుండి తొలగించవద్దు, యదాతథంగా కొనసాగించాలని సీఎంను కలిసి వినతి పత్రం ఇవ్వకుండా అడ్డుకోవటాన్ని తప్పుబట్టారు.

CHANGE OF NAME

I, NAGA PRATHIMA DONEPUDI (Old name), **W/o. KANCHARLA RAMA RAO,** D.No. 2-26, Near Ramalayam, Tadigadapa, Krishna District - 521137. Andhra Pradesh. have changed my name to **KANCHARLA NAGA PRATHIMA** (New name) Henceforth, I will be Called & Know as **KANCHARLA NAGA PRATHIMA.**

నగరంలో 50 రోజులు144 సెక్షన్

విశాలాంధ్ర-విజయవాడ(వన్‌టౌన్): నగర పోలీస్ కమిషనరేట్‌లో 144 సెక్షన్ అమలు చేస్తున్నట్టు ఎన్టీఆర్ జిల్లా సీపీ, మెట్రోపాలిటన్ ప్రాంత అదనపు జిల్లా మేజిస్ట్రేట్ కాంతిరాణా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 21నుంచి జులై 9 వరకు 144సెక్షన్ అమలు ఉంటుందన్నారు. ప్రజా జీవనానికి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా ఉండేందుకు అలాగే ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా 144 సెక్షన్ విధించారు. నిషేధాజ్ఞలు అమలులో ఉన్న సమయంలో పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఇబ్రహీంపట్నం, భవానీ పురం, వన్‌టౌన్, టూటౌన్, సత్యనారాయణపురం, అజిత్‌సింగ్‌నగర్, నున్న, గవర్నర్ పేట, సూర్యారావు పేట, కృష్ణలంక, మాచవరం, గుణదల పటమట పోలీస్ స్టేషన్ల పరిధిలో నలుగురు లేదా అంతకుమించి ఎక్కువ మంది జనం బహిరంగ ప్రదేశాలలో గుమిగూడరాదు, కర్రలు, రాళ్లు, ఇతర మారణాయుధాలు పట్టుకుని తిరగరాదు. ఈ నిబంధనలను అతిక్రమించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటారని సీపీ పేర్కొన్నారు.

అమరవీరుల ఆశయ సాధనకు పునరంకితం

సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దొనేపూడి శంకర్

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): అమరవీరుల ఆశయాలకు పునరంకితమవ్వాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దోనేపూడి శంకర్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. చలసానినగర్ సీపీఐ 17, 18 డివిజన్ శాఖల ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే షేక్ నాసర్ వలీ తృతీయ వర్ధంతి సభ 18 డివిజన్ శాఖ కార్యదర్శి అంబటిపూడి మోహన్ అధ్యక్షతన జరిగింది. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దోనేపూడి శంకర్, నగర కార్యదర్శి జీ కోటేశ్వరరావు పాల్గొని ముందుగా నాజర్‌వలి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం శంకర్, కోటేశ్వరరావు మాట్లాడుతూ నాసర్ వలి పోరాటయోధుడని, ఆయన జీవితం ఆచరణీయమని, అనేక కష్టనష్టాలు ఎదుర్కొని పార్టీలో అంచలంచలుగా ఎదిగి ఎమ్మెల్యేగా ఎవరు సాధించనంత మెజార్టీని సాధించి పశ్చిమ నియోజకవర్గంలో రికార్డు నెలకొల్పారని గుర్తు చేశారు. చలసానినగర్ పార్టీ నిర్మాణంలో కీలకపాత్ర వహించారని, ఇళ్ల పట్టాల సాధన కోసం, రిజిస్ట్రేషన్ కోసం, అనేక పోరాటాలు చేసి విజయం సాధించారని పేర్కొన్నారు. నాసర్ వలి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం పాదచారులకు మజ్జిగ పంపిణీ చేశారు.

ప్రజానాట్యమండలి నగర అధ్యక్షులు ఎస్కే నజీర్, 17 18 డివిజన్లో కార్యదర్శి షేక్ సుభాని, సహాయ కార్యదర్శి స్టాలిన్, గుంజా క్రాంతి, పాశం ఆంజనేయులు, సీనియర్ నాయకులు జల్లి చిన్న, గుంజగోపాలం, జగన్నాథం, బాబూలాల్, పుస్తెల రాహుల్, కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ఎన్‌టీఆర్ జిల్లా

సీఎంను వినతి కోరితే ముందస్తు అరెస్టులా?

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): విజయవాడ నగరానికి వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌ను కలిసి వినతి పత్రం ఇవ్వాలని అనుమతి కోరితే ముందస్తు అక్రమ అరెస్ట్ చేయడం, స్టేషన్‌లో నిర్బంధం చేయడాన్ని ఏఐఎస్ఎఫ్ ఖండిస్తూ ప్రకటన విడుదల చేసింది. విజయవాడలో ఏ-ప్లస్ కన్వెన్షన్ సెంటర్‌లో శుక్రవారం నిర్వహించ తలపెట్టిన సచివాలయం వలంటీర్ల సమావేశానికి వస్తున్న సీఎం జగన్‌ని కలిసి వినతి పత్రం ఇవ్వాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) రాష్ట్ర కోశాధికారి, విజయవాడ నగర కార్యదర్శి ఎమ్ సాయికుమార్ ఒకరోజు ముందస్తుగా ఇంటిలిజెన్స్ వారి నుంచి ఫోన్ ద్వారా అనుమతి కోరగా, ఏఐఎస్ఎఫ్ కార్యాలయం వద్దకు వచ్చి సాయికుమార్‌ను పిలిచి పోలీసు స్టేషన్‌కు తరలించి 18 సాయంత్రం సమయంలో అక్రమంగా నిర్బంధించారని తెలిపారు. ఎన్‌సీఈఆర్‌టీ పాఠ్యాంశాలల్లో డార్విన్ సిద్ధాంతం, మొఘల్ చరిత్ర, భగత్ సింగ్, గాంధీ వంటి సమరయోధుల అంశాల్ని కొనసాగించాలని సీఎంని కోరుదామనుకుంటే ఇలాంటి చర్యలు ఎంతవరకు సమంజసమని ఏఐఎస్ఎఫ్ ప్రశ్నిస్తోందన్నారు.

తక్షణమే పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలి

విశాలాంధ్ర-గంపలగూడెం: భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం తోటమాలలోని విద్యుత్ కార్యాలయంలో ఏఈకి వినతిపత్రం అందజేశారు. విద్యుత్ చార్జీలు సామాన్యులకు అందుబాటులో లేకుండా రాష్ట్ర ప్రభుత్వం పెంచిందని, సర్దుబాటు పేరుతో అదనంగా మరికొంత పెంచారని సీపీఐ తిరువూరు నియోజకవర్గ కార్యదర్శి షేక్ నాగుల్ మీరా విమర్శించారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు రెండు ఫ్యాన్లు, ఒక కూలర్, ఫ్రిడ్జ్, మూడు బల్బులు లేకుండా ఎవరున్నారని ఆయన ప్రశ్నించారు. గతంలో ఇవి ఉన్న రూ.200 విద్యుత్ బిల్లు వచ్చేదని, ప్రస్తుతం రూ.600-700 వస్తోందని ఆయన విమర్శించారు. విద్యుత్ బిల్లు రూ.300 దాటితే సంక్షేమ పథకాలు నీరు గారి పోతున్నాయని ఆయన విమర్శించారు. వెంటనే విద్యుత్ బిల్లులు తగ్గించి పేద, మధ్యతరగతి కుటుంబాలకు సంక్షేమ పథకాలు అమల య్యేలా విద్యుత్ శాఖ చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ గంపలగూడెం శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఉన్నం సాంబశివరావు, మండల సహాయ కార్యదర్శి గౌర్రాజు రామకృష్ణ, కే. జమలయ్య, కే. రామారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఇంగ్లీష్ గ్రామర్

విశాలాంధ్ర-గంపలగూడెం: వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా శుక్రవారం స్థానిక శాఖ గ్రంథాలయంలో, మండలంలోని పెనుగోలను శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్, ఇంగ్లీష్ గ్రామర్, ఇంగ్లీష్ అర్థాలు, వివిధ రకాల ఆటల, పాటల పోటీలు నిర్వహించారు. ఉపాధ్యాయులు వై. క్రాంతికుమార్, ఎస్.వెంకటేశ్వరావు, గ్రంథాలయ అధికారులు నాగేశ్వరరావు వి. జ్యోతిర్మయి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా సుందరయ్య వర్ధంతి

విశాలాంధ్ర-కంచికచర్ల: పీడిత ప్రజల ప్రియతమ నాయకుడు, దక్షిణ భారత కమ్యూనిస్ట్ ఉద్యమ నిర్మాత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 38 వర్ధంతిని సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం కంచికచర్లలో ఘనంగా నిర్వహించారు. స్థానిక సీపీఎం కార్యాలయం వద్ద పార్టీ జెండాను శాఖా కార్యదర్శి షేక్ జహీదా ఎగురవేశారు. సీఐటీయూ మండల కార్యదర్శి బెజ్జం భూషణం, సీపీఎం, ఎస్ఎఫ్ఐ నేతలు పాల్గొన్నారు.

రీ సైక్లింగ్‌కు ఆర్‌ఆర్‌ఆర్ కేంద్రాల ఏర్పాటు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్: జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వ పట్టణాభివృద్ధి, గృహనిర్మాణ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో మేరీ లైఫ్-మేరా స్వచ్ఛ షహర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. మే 20 నుండి జూన్ 5వ తేదీ వరకు నగరంలోని 4 వార్డుల్లో 15 రోజుల పాటు మేరీ లైఫ్-మేరా స్వచ్ఛ షహర్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. మేరీ లైఫ్ మేరా స్వచ్ఛ షహర్ కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు నోడల్ అధికారులను కూడా నియమించినట్టు తెలిపారు. డివిజన్లలో ఏర్పాటు చేసిన 67 ఆర్.ఆర్.ఆర్ కేంద్రాల్లో ప్రజలు తమకు ఉపయోగపడని వస్తువులను అందించాలన్నారు. సేకరించిన వస్తువులను ఆయా కేంద్రాల వద్దనే ఉపయోగపడేవారికి అందివ్వడం జరుగుతుందని, మిగిలిన వస్తువులను తుకివాకం డ్రై వేస్ట్ ప్రాసెసింగ్ ప్లాంట్ ద్వారా రీసైక్లింగ్ చేసి పునర్వినియోగంకి తీసుకిరావడం జరుగుతుందన్నారు. అదనపు కమిషనర్ కేవీ.సత్యవతి, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీ.రత్నావళి శుక్రవారం కెనాల్ బండ్, స్క్రూ బ్రిడ్జి దగ్గర, నగరంలోని 64 వార్డుల్లోని స్వచ్ఛంద సంస్థలు, అపార్ట్మెంట్స్, స్కూల్స్, కాలేజి స్టూడెంట్స్, రెస్టారెంట్లు నిర్వాహకులతో కలిసి శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ మెడికల్ ఆఫీసర్ మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతో నా జీవితం, నా పట్టణం, పర్యావరణం కోసం జీవన విధానంలో భాగంగా లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్‌మెంట్ ప్రారంభించడం జరిగిందని, ఇందులో స్వచ్ఛ భారత్ మిషన్ చేపట్టిన ఆర్ఆర్ఆర్, రెడ్యూస్-రీసైకిల్-రీయూజ్ ప్రక్రియలో ప్రజలను భాగస్వామ్యం చేయాలనే లక్ష్యంతో ఉపయోగపడే పాత దుస్తులు, బొమ్మలు, ప్లాస్టిక్, పుస్తకాలు, వస్తువులను పెద్ద ఎత్తున సేకరించనున్నట్లు తెలిపారు. పాత వస్తువుల సేకరణ కోసం నగరంలోని 64 వార్డుల్లోని ప్రధాన ప్రాంతాల్లో 67 కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. స్థానికంగా ఉండే ప్రజలు, సంస్థలు చైతన్యవంతులై తమ వద్ద నిరుపయోగంగా ఉండి రీసైక్లింగ్‌కు ఉపయోగపడే వస్తువులను ఆయా కేంద్రాల్లో అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్లు, శానిటరీ సూపర్వైజర్లు, శానిటరీ ఇనస్పెక్టర్లు, శానిటరీ సెక్రెటరీలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

జాబ్ మేళాలో 137 మంది ఎంపిక

విశాలాంధ్ర-తిరువూరు: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. 12 ప్రైవేటు సంస్థల ప్రతినిధులు 419 మంది అభ్యర్థులను ఇంట ర్వ్యూ చేసి 137 మందిని ఎంపిక చేశారు. తొలి విడత 92 మందికి నియామక పత్రాలను అందజేశారు. గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఎమ్మెల్యే రక్షణ నిధి చొరవతో ఈ జాబ్ మేళా ఏర్పాటు చేసినట్లు ఏపీ ఎస్ఎడిసి జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి నరేష్ కుమార్ తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ సుశీలరావు అధ్యాపకులు పర్యవేక్షించారు.

వలంటీర్ల సేవలు వెలకట్టలేనివి: కలెక్టర్

విశాలాంధ్ర-విజయవాడ(కృష్ణలంక): నవరత్నాల సృష్టికర్త, సంక్షేమ పథకాలకు నిలువెత్తు సాక్షి, వాలంటీర్ల వ్యవస్థకు రూపశిల్పి సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాలను నెరవేరుస్తున్న ప్రతి వాలంటీర్‌ను అభినందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా అవార్డులు స్వీకరించిన జిల్లాకు చెందిన వాలంటీర్లను అభినందిస్తున్నట్లు కలెక్టర్ డిల్లీరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక చేయడంలో వాలంటీర్ల పాత్ర మరువలేనిదన్నారు. కులమతాలు, వర్గాలు, రాజకీయాలకతీతంగా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయడంతో పాటు అలుపెరగని సేవలు అందిస్తున్న వాలంటీర్లను అభినందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రార్థించే పెదవులకన్న సాయం చేసే చేతులు మిన్న అన్న మదర్ థెరీసా మాటలకు ప్రతి రూపమే వాలంటీర్ల వ్యవస్థ అన్నారు. పేద బలహీన వర్గాలవారిని ఆర్థికంగా బలోపేతం చేసి సమాజంలో ఉన్నత స్థాయిని కల్పించాలని ముఖ్యమంత్రి ఆలోచనలను ఆచరణలో పెడుతూ పేదలను ఆర్థిక పురోగతిలో నడిపించటంలో భాగస్వాములవుతున్న వాలంటీర్లకు వందనం చేస్తున్నానన్నారు. ఎన్‌టిఆర్ జిల్లాలో 605 సచివాలయాల ద్వారా 10,200 మంది వాలంటీర్లు సేవలందిస్తున్నారని వీరిలో 8,997 మందికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదగా అవార్డులకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. వీరిలో 36 మందికి సేవా వజ్ర, 137 మందికి సేవా రత్న, 8824 మందికి సేవా మిత్ర అవార్డులతో సత్కరించి రూ.9 కోట్ల 20 లక్షల 60 వేల నగదు పురస్కారాలను అందుకోడం అభినందనీయమన్నారు. పేద ప్రజలకు మరింత మెరుగైన సేవలందించి జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

సాంకేతిక మార్పులను గమనించాలి

విశాలాంధ్ర-తిరువూరు: ఇంజనీరింగ్ విద్యార్థులు రోజురోజుకూ సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులను అవగాహన చేసుకుని తదనుగుణంగా నైపుణ్యాలు మెరుగుపరచుకోవాలని తిరువూరు వాహినీ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ రంగా నాగేంద్రబాబు సూచించారు. ఇంజనీరింగ్ లో మెకానికల్ విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో ఆయన రచించిన ఇంజనీరింగ్ మెకానిక్స్ పుస్తకాన్ని శుక్రవారం కళాశాలలో ఆవిష్కరించారు. మెకానికల్ విద్యార్థులకు ఈ పుస్తకం ఎంతో ఉపయోగకంగా ఉంటుందన్నారు. కళాశాల అధ్యాపకులు నాగేంద్రబాబును అభినందించారు.

ప్రతి ఒక్కరికి లబ్ధి

విశాలాంధ్ర-వీరులపాడు: గతంలో చంద్రబాబు నాయుడి పరిపాలనలో జన్మభూమి కమిటీల పేరుతో రాష్ట్ర ప్రజలను దోపిడీ చేసి అరాచకం సృష్టించారని నందిగామ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు అన్నారు. వీరులపాడు మండలంలోని దొడ్డదేవరపాడులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఎమ్మెల్యే ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సీఎం జగన్ ఆదేశాలతో ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ - స్థానిక సమస్యలను తెలుసుకుంటూ , పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తున్నామని తెలిపారు. అర్హులందరికీ రాష్ట్రప్రభుత్వం పారదర్శకంగా సంక్షేమ పథకాలను అందిస్తుందని - కులమతాలు, రాజకీయాలు , పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూర్చటమే ముఖ్యమంత్రి వైయస్ జగన్ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చెంద్యాల రామకృష్ణ,మండల కన్వీనర్ ఆవుల రమేష్ బాబు, ఎంపీటీసీ తోట నారాయణరావు, ఎంపీపీ కోటేరు లక్ష్మి ముత్తారెడ్డి, జడ్పిటిసి అమర్లపూడి కీర్తి సౌజన్య, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం, తదితరులు పాల్గొన్నారు.

వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ బావాజీ పేట శ్రీ కృష్ణ దేవరాయలు విగ్రహ సమీపంలోని బీఆర్‌టీఎస్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం పేదలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు, ముఖ్య అతిథిగా జిల్లా వాకర్స్ క్లబ్ మాజీ డిప్యూటీ గవర్నర్ డాక్టర్ శెనగ శెట్టి హరిబాబు హాజరై ఆయన మాట్లాడుతూ సామాజిక సేవ ధ్యేయంగా అనేక రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న బీఆర్‌టీఎస్ వాకర్స్ క్లబ్ అధ్యక్షులు వాకర్ గుర్రం ఏడు కొండలు,ప్రధాన కార్యదర్శి వాకర్ కొండాయ గుంట రాము,కోశాధికారి వాకర్ డాక్టర్ బ్రహ్మ దేశం వసంత కుమార్ లను అభినందించారు,క్లబ్ అధ్యక్షులు వాకర్ గుర్రం ఏడు కొండలు మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు లో భాగం గా కళ్లే పల్లి కృష్ణయ్య వర్ధంతి సందర్భంగా వారి సతీమణి కళ్ళే పల్లి విజయ దాతృత్వం లో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ అన్నదాన కార్యక్రమమునకు సహకరించిన దాత కళ్ళే పల్లి విజయ,తెనాలి శ్రీనివాస్ లకు క్లబ్ కార్య దర్శి కొండాయ గుంట రాము ధన్యవాదములు తెలిపారు,కార్యక్రమంలో క్లబ్ సభ్యులు వాకర్ గుర్రం లీలా కుమార్,పోతుల విల్సన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్‌లోకి నోకియా కొత్త ఫోన్లు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): కొత్త నోకియా 105 2023, నోకియా 106తో తన మార్కెట్ లీడింగ్ ఫీచర్ ఫోన్ పోర్ట్‌ఫోలియోకు నూతన జోడింపులను నోకియా ప్రకటించింది. ఈ ఫోన్‌లు అంతర్నిర్మిత యూపీఐ 123 పే ఫంక్షనాలిటీతో వస్తాయి. యూపీఐ సౌలభ్యం, నోకియా ఫోన్‌ల విశ్వసనీయతతో వచ్చే ఈ ఫీచర్ ఫోన్స్, స్మార్ట్‌ఫోన్ లేకుండా కూడా డిజిటల్ లావాదేవీలను సురక్షితంగా, సజావుగా నిర్వహించేందుకు వినియోగదారులను అనుమతిస్తుంది.

టీ-ఎస్ఐజీతో ఒప్పో ఇండియా ఒప్పందం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): తెలంగాణలోని సంగారెడ్డి జిల్లా హైదరాబాద్ లోని ఒడియా వలస కార్మికుల జీవితాలను మార్చడానికి ఉద్దేశించిన ఉడాన్ ప్రాజెక్టుకు మద్దతు ఇవ్వడానికి ప్రముఖ గ్లోబల్ స్మార్ట్ డివైజ్ బ్రాండ్ ఒప్పో టి-సిగ్ తో భాగస్వామ్యాన్ని ప్రకటించింది. ఉడాన్ ఈ కార్మికుల ఆరోగ్యం, పోషకాహారం, పిల్లల విద్య, వేతనాలు, జీవన పరిస్థితులతో సహా వారి మొత్తం శ్రేయస్సును మెరుగుపరచడం ద్వారా సాధికారత కల్పించడానికి ప్రయత్నిస్తుంది. స్పాన్సర్‌గా, ఒప్పో, టి-ఎస్ఐజి, ఎయిడ్ ఎట్ యాక్షన్ తో కలిసి ఆరు నెలల పాటు సంగారెడ్డి జిల్లాలో నివసిస్తున్న 2500 మందికి పైగా వలస కార్మికులు, 400 మంది పిల్లల జీవితాలను సానుకూలంగా ప్రభావితం చేస్తుంది.

నాలుగు నెలల పసిబిడ్డ కిడ్నాప్

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం: కొండపల్లిలో నాలుగు నెలల పసిబిడ్డ కిడ్నాప్ స్థానికంగా కలకలం సృష్టించింది. విజయవాడ హనుమాన్ పేటలో ఫుట్ పాత్ పై నివసిస్తున్న భార్యాభర్తలు ముద్దాని రాముడు, కోటమ్మ చిత్తు కాగితాలు ఏరుకొని జీవితం సాగిస్తుంటారు. ఒక మహిళ రేషన్ కార్డు, ఇళ్ల స్థలం ఇప్పిస్తానని ఆటోలో మార్కెట్ వరకు వచ్చింది. అక్కడి నుంచి మరో ఆటోలో గొల్లపూడి వచ్చారు. అక్కడి నుంచి ఇబ్రహీంపట్నం, అక్కడి నుంచి కొండపల్లి ఖిల్లా రోడ్డు వరకు ఆ గుర్తు తెలియని మహిళ ఆటోలు మార్చిమార్చి తీసుకొచ్చింది.అక్కడి నుండి బిడ్డను తీసుకొని బైక్ పై వెళ్లిపోయారు. ఎంతసేపటికీ తిరిగి రాకపోవడంతో కోటమ్మ పరిసర ప్రాంతాల్లో వెతికి భర్తతో కలిసి ఇబ్రహీంపట్నం పోలీసులను ఆశ్రయించింది. కిడ్నాప్ కేసు నమోదు చేసిన పోలీసులు పసిబిడ్డ ఆచూకీ కనుగొనేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. సీఐ పి. శ్రీను కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పేదలంటే చంద్రబాబుకు చులకన: రక్షణ నిధి

విశాలాంధ్ర-తిరువూరు: నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం నివేశనస్థలాలు మంజూరు చేస్తుంటే టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు చులకన భావంతో మాట్లాడటం దారుణమని తిరువూరు ఎమ్మెల్యే రక్షణ నిధి ధ్వజమెత్తారు. శుక్రవారం చంద్రబాబు నాయుడు వ్యాఖ్యలను ఖండిస్తూ తిరువూరులో వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన జరిపారు. నియోజకవర్గ కార్యాలయం నుంచి బైపాస్ రోడ్డు మీదగా ఈ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజాసంకల్ప యాత్రలో ఇచ్చిన హామీ మేరకు పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తుంటే అవమానకర రీతిలో మాట్లాడిన చంద్రబాబుకు ప్రజలే బుద్ధి చెప్పాలన్నారు. ఏఎంసీ చైర్మన్ శీలం నాగ నర్సిరెడ్డి, తిరువూరు, విస్సన్నపేట జడ్పిటిసి సభ్యులు యరమల రామచంద్రారెడ్డి, లోకేష్ రెడ్డి, తిరువూరు మండల పరిషత్ అధ్యక్షురాలు గద్దల భారతి, నగర పంచాయతీ చైర్పర్సన్ గత్తం కస్తూరిబాయి, వైస్ చైర్మన్లు వెలుగోటి విజయలక్ష్మి, గుమ్మ వెంకటేశ్వరి, వార్డు కౌన్సిలర్లు తంగిరాల వెంకటరెడ్డి, పరసా శ్రీని వాసరావు, మోదుగు ప్రసాదు , పసుపులేటి శేఖర్ బాబు, పిఎసి ఎస్ అధ్యక్షులు గుడిపూడి నారాయణరావు, తాళ్లూరి నవీన్ కుమార్, ముక్కామల సీతారామయ్య, కో ఆప్షన్ సభ్యుడు ఏరువ ప్రకాశ్ రెడ్డి, పార్టీ నాయకులు వెలుగోటి ఆదినారాయణ, వేణు, రేగళ్ళ మోహన్ రెడ్డి, మామిడి కుటుంబరావు పాల్గొన్నారు.

రియల్‌మి కొత్త స్మార్ట్‌ఫోన్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-విజయవాడ: భారతదేశంలోఅత్యంత విశ్వసనీయమైన టెక్నాలజీ బ్రాండ్ రియల్‌మి తాజాగా తన లేటెస్ట్ స్మార్ట్‌ఫోన్ రియల్‌మి నార్జో ఎన్53ని ఆవిష్కరించింది. నార్జో ఎన్53 అనేది నెక్స్ట్-జెన్ వినియోగదారుల కోసం స్లిమ్ ఫారమ్ ఫ్యాక్టర్, అత్యాధునిక ఫీచర్లను కలిగి ఉంది. ఈ స్మార్ట్ ఫోన్ రియల్‌మి ప్రారంభించిన అత్యంత స్లిమ్ స్మార్ట్‌ఫోన్. అలాగే 33వాట్స్ ఫాస్ట్ చార్జింగ్ టెక్నాలజీతో పాటు పరిశ్రమలో ప్రముఖ 50 మెగా పిక్సెల్ ఏఐ కెమెరాతో అమర్చబడింది. దీర్ఘకాలం ఉండే 5000ఎంఏహెచ్ బ్యాటరీతో, రియల్‌మి నార్జో ఎన్53 మినీ క్యాప్సూల్‌తో కూడా వస్తుంది. ఇది వినియోగదారులకు మూడు ముఖ్యమైన ఫీచర్లను అందిస్తుంది. నార్జో సిరీస్ అనేది సమగ్రమైన అనుభవాన్ని అందించే స్టైలిష్ స్మార్ట్‌ఫోన్ల శ్రేణి. భారతదేశంలో 12.3 మిలియన్ల మంది వినియోగదారులను కలిగి ఉంది.

ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

రిజిస్టర్ ఆఫీస్ : టీసి నం.14/2074-7, ముత్తూట్ సెంటర్, పున్నెన్‌రోడ్, తిరువనంతపురం-695 034, కార్పొరేట్ ఆఫీస్ : 12/ఏ 01, 13వ అంతస్తు, పరిణీ క్రెసెంజో, ప్లాట్ నం.సి38 & సి39, బంద్రా కుర్లా కాంప్లెక్స్-జి బ్లాక్ (ఈస్ట్), ముంబై-400051, టెలి నం : 022-62728500, ఇ-మెయిల్ ఐడి: authorised.officer@muthoot.com

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) కింద

ఇందుమూలంగా ఈ కింద పేర్కొనబడిన రుణగ్రహీత(లు), సహ-రుణగ్రహీత(లు), హామీదారు(లు)లకు తెలియజేయునది ఏమనగా... సంబంధిత నోటీసులు జారీ చేసిన వ తేదీ నుంచి 60 రోజుల్లోగా తాజా పర్చిన వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులతో పాటు కంపెనీకి బకాయి పడ్డ మొత్తాలను చెల్లించవలసిందిగా ముత్తూట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ("ఎంహెచ్ఎఫ్‌సిఎల్") అధీకృత అధికారిగా ఈ దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 కింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువుకునే సెక్షన్ 13(12) కింద డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది. మీకు ప్రత్యామ్నాయ సర్వీసుగా నోటీసు యొక్క ఈ ప్రచురణ. రుణం తిరిగి చెల్లించేందుకు ఎంహెచ్ఎఫ్‌సిఎల్‌కు రుణగ్రహీత(లు), సహ-రుణగ్రహీత(లు), హామీదారు(లు)ల ద్వారా ఈ కింద పేర్కొన్న ఆస్తి(లు) హామీగా పెట్టబడినవి.

వ. సం.	రుణగ్రహీత/సహ రుణగ్రహీత/ హామీదారు పేరు/రుణ ఖాతా సంఖ్య	ఎన్‌పీఏ తేదీ	డిమాండ్ నోటీసు తేదీ	బకాయి మొత్తం
1	రుణ ఖాతా సంఖ్య MHFLPROVIJ00005002677 1.దాగంటిపాటి అనిల్‌కుమార్ 2. దాగంటిపాటి లక్ష్మి	28-ఫిబ్రవరి-2023	09-మే-2023	03-మే-2023 నాటికి రూ.5,55,103/- (ఐదు లక్షల యాభై ఐదు వేల నూట మూడు రూపాయలు మాత్రమే) & రూ.5,10,710/- (ఐదు లక్షల పదివేల ఏడువందల పది రూపాయలు మాత్రమే)
	హామీగా పెట్టిన ఆస్తి(లు)/స్థిర ఆస్తి(లు) వివరాలు: షెడ్యూల్-ఎ (హామీగాపెట్టిన ఆస్తి వివరాలు): పటమట ఎస్ఆర్‌ఓ. పరిధిలో కృష్ణాజిల్లా విజయవాడ రూరల్ మండలం, యనమలకుదురు గ్రామం మరియు గ్రామ పంచాయతీ, బ్లాక్ నం.12, ఆర్.ఎస్.నం.2/1లో 335 చదరపు అడుగుల నిర్మిత ప్రదేశం కలిగియున్న మొదటి అంతస్తు, డి.నం.19-116, ఉత్తరభాగం, ఫ్లాట్ నం.2తోపాటు మొత్తం 205.64 చదరపు గజాల భూ విస్తీర్ణం నుండి 34.45 చదరపు గజాలు లేదా 28.803 చదరపు మీటర్ల అవిభాజ్య భూ విస్తీర్ణం నుంచి 17.225 చదరపు గజాలు లేదా 14.401 చదరపు మీటర్ల విస్తీర్ణపు అవిభాజ్య నిర్దిష్ట భూమి కలిగియున్న ఆస్తి మొత్తంగా. హద్దులు: తూర్పు: లంకె వెంకటరావు ఆస్తి, దక్షిణం: లంకె వెంకటరావు ఆస్తి, పడమర: పైడిపాముల లక్ష్మీకుమారి ఆస్తి, ఉత్తరం: 15అ॥ల వెడల్పు రోడ్డు, ఫ్లాట్ హద్దులు: తూర్పు: ఉమ్మడి కారిడార్, దక్షిణం: విక్రేత ఆస్తి, పడమర: ఓపెన్ టుస్కై మరియు మెట్లు.			

పైన పేర్కొన్న విధంగా రుణగ్రహీత, సహ-రుణగ్రహీత(లు) & హామీదారు(లు) ఎంహెచ్ఎఫ్‌సిఎల్‌కు బకాయి చెల్లించడంలో విఫలమైనట్లయితే పైన పేర్కొన్న హామీగా పెట్టిన ఆస్తిని స్వాధీనం చేసుకునే హక్కు ఎంహెచ్ఎఫ్‌సిఎల్ కలిగియున్నది. మొత్తంగా రుణగ్రహీతల నష్టాలు, ఖర్చు మరియు బాధ్యతలపై చట్ట ప్రకారం కంపెనీకి అందుబాటులో ఉన్న అటువంటి ఇతర చర్యలను తీసుకోబడతాయి. ఎంహెచ్ఎఫ్‌సిఎల్ ముందస్తు అంగీకారం లేకుండా పైన పేర్కొన్న హామీగా పెట్టిన ఆస్తి(లు)ని విక్రయం, లీజు ద్వారా లేదా మరో విధంగా బదలాయించడం నుంచి సర్ఫేసీ చట్టం సెక్షన్ (13) లోని నిబంధనల కింద రుణగ్రహీత(లు), సహ-రుణగ్రహీత(లు), & హామీదారు(లు)లను నిషేధించడమైనది.

ప్రదేశం: కృష్ణా, తేదీ: 20 మే, 2023 — సం/- అధీకృత అధికారి, ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరఫున

SBFC SMALL BUSINESS FINCREDIT

ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్ : యూనిట్‌నం: 103, 1వ అంతస్తు, సి&బి స్క్వేర్, సంగం కాంప్లెక్స్, సిటిఎస్ నం.95ఎ, 127, అంధేరి కుర్లా రోడ్, చాకాల గ్రామం, అంధేరి(ఇ),ముంబై-400059 (టెలిఫోన్ : +91 22 67875300), ఫ్యాక్స్: +91 22 67875334 (WWW.SBFC.COM) కార్పొరేట్ గుర్తింపుసంఖ్య : యు67190ఎంహెచ్2008పిటిసి178270

బహిరంగ ప్రకటన

దిగువ పేర్కొన్న బ్రాంచ్ చిరునామా వద్ద తాకట్టు పెట్టబడిన బంగారు ఆభరణాలు ఎస్‌బీఎఫ్‌సీ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా **తేదీ: 27 మే, 2023 - ఉదయం 10.30 గంటలకు కింది బ్రాంచ్ చిరునామాలో** వేలం వేయబడునని ఇందుమూలంగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయడమైనది.

వేలం వేయబడు బంగారు ఆభరణాలు, బకాయిలు చెల్లించుటలో విఫలమైన మా యొక్క వేర్వేరు ఖాతాదారుల లోన్ ఎక్కౌంట్లకు చెందినవి. ఈ రుణగ్రహీతలకు మా నుంచి వేలం నోటీసులు సక్రమంగా జారీ చేయబడినవి. వేలానికి పెట్టిన బంగారు ఆభరణాలు...ఈ కింద పేర్కొన్న బ్రాంచి వివరాలతో పాటు వేర్వేరు ఖాతాదారుల కస్టమర్ ఐడీతో అనుసంధానమై ఉన్న అన్ని ఎక్కౌంట్లకు చెందినవి.

ఒంగోలు బ్రాంచ్ చిరునామా: ఎస్‌బీఎఫ్‌సీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఎఆర్ఎన్ కాంప్లెక్స్, రెండవ అంతస్తు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ పక్కన, కర్నూలు రోడ్డు, ఒంగోలు-523001
ఒంగోలు: AP00278533,AP00282354,AP00290481,AP00291080,AP00302641,AP00314345,AP00315143,AP00317438,AP00338064,AP00340310,AP00345037,AP00353028,AP00354300,AP00362836,AP00364477,AP00364548,AP00366769,AP00391731,AP00409089,AP00410203,AP00440075,AP00494332,AP00494743,AP00529591

విజయవాడ బ్రాంచ్ చిరునామా: ఎస్‌బీఎఫ్‌సీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, డి.నం.59/ఎ, 10/1/5, 1వ అంతస్తు, చంద్రాలోక్ కాంప్లెక్స్, కాసా టీవీఎస్ పక్కన, స్టెల్లా కాలేజ్‌రోడ్డు, తె.పి.నగర్, విజయవాడ-520008.
విజయవాడ: AP00003814,AP00062344,AP00177132,AP00177755,AP00266909,AP00271513,AP00302858,AP00305345,AP00319361,AP00330523, AP00334909,AP00338401,AP00339571,AP00351987,AP00351988,AP00352224,AP00512035

కాకినాడ బ్రాంచ్ చిరునామా: ఎస్‌బీఎఫ్‌సీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, డోర్ నం.13-1-46, 1వ అంతస్తు, శ్రీ దీప్తి టవర్స్, మెయిన్‌రోడ్డు, కాకినాడ-533001
కాకినాడ: AP00197417,AP00271306,AP00271759,AP00323078,AP00340452,AP00352873,AP00413597

భీమవరం బ్రాంచ్ చిరునామా: ఎస్‌బీఎఫ్‌సీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, డోర్ నం.22-10-18/3, 1వ అంతస్తు, తటవర్తివారి వీధి, ఐడిబిఐ బ్యాంక్ ఎదుట, భీమవరం-534 201
భీమవరం: AP00067706,AP00106462,AP00130770,AP00136564,AP00160919,AP00196643,AP00208234,AP00290466,AP00293199,AP00293649, AP00302340, AP00303232,AP00308664,AP00308675,AP00309392,AP00311338,AP00311698,AP00314067,AP00316215,AP00318676,AP00319966,AP00369449,AP00378101,AP00383724,AP00392350,AP00399183,AP00410154,AP00440891,AP00466206,AP00478567,AP00496007,AP00496606

ఏలూరుబ్రాంచ్ చిరునామా: ఎస్‌బీఎఫ్‌సీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, డోర్ నం.23బి-593/1, సావిత్రి కాంప్లెక్స్,1వ అంతస్తు, ఈదరవారి వీధి, ఏక్సిస్ బ్యాంక్ పక్కన, ఆర్.ఆర్.పేట్, ఏలూరు-534 002.
ఏలూరు: AP00186919,AP00200126,AP00270938,AP00278641,AP00319167,AP00346764,AP00385719,AP00391911,AP00407281,AP00448075,AP00477201

రాజమండ్రి బ్రాంచ్ చిరునామా: ఎస్‌బీఎఫ్‌సీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, డి.నం.6-1-4, 2వ అంతస్తు, రంగాచారి వీధి, టి.నగర్, రాజమండ్రి-533 101
రాజమండ్రి: AP00248802,AP00270986,AP00339169,AP00341193,AP00352734,AP00362707,AP00370204,AP00374475,AP00378997,AP00475496, AP00476306,AP00493798,AP00503155,AP00503370,AP00503658,AP00503753,AP00505373

గుంటూరు బ్రాంచ్ చిరునామా: ఎస్‌బీఎఫ్‌సీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, డోర్ నెం.6-10-27, శ్రీ నిలయం, స్వగృహ ఫుడ్స్, అరండల్‌పేట్, గుంటూరు.
గుంటూరు: AP00041936,AP00195897,AP00198160,AP00201114,AP00273914,AP00282061,AP00302739,AP00323012,AP00327472,AP00340034,AP00354610,AP00356640,AP00375633,AP00383911,AP00383913,AP00384037,AP00405386,AP00414003,AP00421116,AP00505240

మరిన్ని వివరాల కొరకు, దయచేసి ఎస్‌బీఎఫ్‌సీ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క సంప్రదించు నంబరు(లు) : 18001028012 నందు సంప్రదించగలరు. (వేలం వేయబడు ఖాతాల సంఖ్యలు మార్చుటకు & ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండానే వేలాన్ని వాయిదా/రద్దు చేయుటకు ఎస్‌బీఎఫ్‌సీ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కలిగియున్నది.